
TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 195 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ సోమవారం.09.02.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




## జిల్లాల పునర్విభజనపై సీఎం రేవంత్ కీలక ప్రకటన..



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: తెలంగాణ సాధనలో తొలి, మలిదశ ఉద్యమాల్లో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థుల పాత్ర కీలకం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నల్లబంగారాన్ని వెలికి తీస్తున్న సింగరేణి కార్మికులు దేశానికి ఆదర్శం అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు గొప్ప చరిత్ర ఉంది. భూపాలపల్లి కుగ్రామంగా ఉన్న సమయంలో అన్న నందమూరి తారకరామరావు మొట్టమొదట దీన్ని మండల కేంద్రంగా మార్చి సింగరేణి బొగ్గు ఉత్పత్తికి మొట్టమొదటి పునాది రాయి వేశారు. దాంతో ఆ తర్వాత భూపాలపల్లి వెనక్కి తిరిగి చూడలేదు. ఇప్పుడు భూపాలపల్లి జిల్లా కేంద్రంగా, మున్సిపాలిటీగా అభివృద్ధి చెందింది. దీనికి కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి అన్నారు. భూపాలపల్లి జిల్లాను కాంగ్రెస్ పార్టీ రద్దు చేయబోతోందని ఇటీవల కొంతమంది విషపు ప్రచారం చేస్తున్నారు. ఈ వేదిక నుంచి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు చెబుతున్నాను. ఏ జిల్లాను తొలగించడం, కొత్త జిల్లాను ఇచ్చే ఆలోచన ప్రభుత్వ పరిశీలనలో లేదని స్పష్టం చేశారు. ఎప్పుడైనా జిల్లాల పునర్విభజనపై ఏదైనా నిర్ణయం తీసుకోవాలనుకుంటే బహిరంగంగా ప్రజలకు చెప్పి,శాసనసభలో చర్చ చేసి ప్రతిపక్షాలసూచన తీసుకున్న తర్వాతే జిల్లాలపై ఆలోచన చేస్తామన్నారు.ఎవరిఎన్నికుట్రలుచేసినాఎన్ని అపోహాలు సృష్టించాలనిప్రయత్నాలుచేసినా భూపలపల్లి జిల్లా ఎక్కడికి పోదన్నారు. జయశంకర్‌భూపాలపల్లి జిల్లా చెల్పూర్‌లో ఆదివారం ఆయన పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం 'ప్రజాపాలన-ప్రగతి బాట' సభలో పాల్గొని మాట్లాడారు.

## నీట్ యూజీ 2026 నోటిఫికేషన్ విడుదల..

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న నీట్-యూజీ 2026 నోటిఫికేషన్ విడుదలైంది. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ పరీక్షకు సంబంధించి రిజిస్ట్రేషన్లు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్ష ద్వారా ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయుష్ కోర్సులు, బీవీఎస్సి, ఏహెచ్, బీహెచ్ఎంఎస్‌తోపాటు బీఎస్సీ నర్సింగ్ (ఎమ్మెన్నెస్) వంటి కోర్సుల్లో సీట్లను భర్తీ చేస్తారు. నేటి నుంచి నీట్ రిజిస్ట్రేషన్లను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) తమ సైట్ neet.nta.nic.in లో ప్రారంభించింది. నెల రోజులపాటు దరఖాస్తు చేసుకోవచ్చు. అంటే వచ్చే మార్చి 8, రాత్రి 9 గంటలవరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

## మున్సిపల్ ఎన్నికలకు నోడల్ అధికారుల నియామకం..




హైదరాబాద్:అమృత్ తెలంగాణ: తెలంగాణలో రెండ్రోజుల్లో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం క్లస్టర్లవారీగా 9 మంది నోడల్ అధికారులను నియమించింది. TGSEC కార్యదర్శి లింగ్యానాయక్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. సోమవారం ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నోడల్ అధికారులు అందుబాటులో ఉండనున్నారు. ఎన్నికలపై ఎవరైనా ఫోన్ ద్వారా 9247597066 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని, అందిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని నోడల్ అధికారులను ఆదేశించారు.

## ప్రజా ప్రభుత్వానికి ఓటెయ్యండి



భీంగల్ :అమృత్ తెలంగాణ: ప్రజా ప్రభుత్వానికి ఓటెయ్యాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నిజామాబాద్ జిల్లాలోని భీంగల్ పట్టణంలోని ఓఫంక్షన్ హాల్‌లో నిర్వహించినమీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.పురపాలక సంఘంఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ క్లిన్ స్వీప్ చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రైతులు పండించిన సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం రూ.500 బోనస్ ఇచ్చిందని,గత ప్రభుత్వ హయాంలోకంటే వరి ధాన్యం సాగు పెరిగిందని తెలిపారు.అర్హులైనవారందరికీ తెల్లరేషన్ కార్డులు మంజూరు చేయడంతో ప్రజలందరూ కాంగ్రెస్ వైపే చూస్తున్నారని అన్నారు. ఆర్టీసీలో ఉచిత బస్ ప్రయాణంతో మహిళలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని వివరించారు. ఢిల్లీ నుంచి గల్లీ వరకు ముస్లిం, మైనారిటీలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడిందని గుర్తు చేశారు.

## పోచారం.. స్వార్థ రాజకీయం మానుకో..



నసురుల్లాబాద్(బాన్సువాడ) :అమృత్ తెలంగాణ: 'పోచారం శ్రీనివాస్‌రెడ్డి కేసీఆర్ పార్టీకి వెన్నుపోటు పొడిచారు. బాన్సువాడ మున్సిపాలిటీకి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ రూ.625 కోట్లు కేటాయించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పోచారం ఒక్క రూపాయి అయినా తెచ్చారా?..' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ప్రశ్నించారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో శనివారం రోడ్‌షోలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ.. బీఆర్ఎస్ హయాంలో బాన్సువాడకు రూ.కోట్ల నిధులు మంజూరు చేయగా.. ప్రస్తుత ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ నుంచి ఒక్క రూపాయి తేలేదని విమర్శించారు. తాను మున్సిపల్ మంత్రిగా ఉన్న సమయంలో బాన్సువాడకు మున్సిపాలిటీ హోదా కల్పించానని గుర్తు చేశారు.

2023 అసెంబ్లీ ఎన్నికల్లో పోచారం శ్రీని వాస్‌రెడ్డిని ఓడించడానికి రేవంత్‌రెడ్డి తిట్టినా.. ప్రస్తుతం ఇద్దరూ ఒక్కటయ్యారని విమర్శించారు. ప్రాణం ఉన్నంత వరకు కేసీఆర్ వెంటే ఉంటానని చెప్పిన పోచారం మాట తప్పి.. కాంగ్రెస్ గూటికి చేరి బీఆర్ఎస్ పార్టీకి వెన్నుపోటు పొడిచారన్నారు. బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధికి కేసీఆర్ రూ.10వేల కోట్లు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీలు ఒక్కటీ నెరవేర్చలేదని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గట్టి బుద్ధి చెప్పాలని కోరారు. బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేసి గెలి పించాలని పిలుపునిచ్చారు. హామీలు నెరవేర్చకుండా కాంగ్రెస్ నాయకులు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడగడానికి వస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు ఒక్కటేనని ఆరో పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, అంజిరెడ్డి, జుబేర్, ధర్మతేజ, నార్ల రత్నకుమార్, ఎలమంచిలి శ్రీనివాసరావు, బోడ చందర్, మోచి గణేష్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ కేసులో నటి అరెస్ట్



హైదరాబాద్:అమృత్ తెలంగాణ: డ్రగ్స్ కేసులో ఓ నటి అరెస్టు కావడం కోలీవుడ్ ఇండస్ట్రీలో కలకలాన్ని రేపింది. యాంటీ నార్కోటిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో చెన్నై పోలీసులు భారీ డ్రగ్స్ నెట్‌వర్క్‌ను ఛేదించారు. ఈ కేసులో కోలీవుడ్ నటి అంజు కృష్ణ, తమిళ కో-డైరెక్టర్ విన్సీ నివేత సహా మొత్తం 8 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. చెన్నై వలసరవాక్కం ప్రాంతంలో దాడులు నిర్వహించిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో అంజు కృష్ణ, విన్సీ నివేత, కార్తిక్ రాజు, యశ్వంత్, శ్రీరామ్, అల్విబిన్షా, వెంకటేష్ కుమార్ తదితరులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. నిందితుల వద్ద నుంచి ఆరు గ్రాముల మెతాంఫేటమైన్ (మెత్), ఏడు గ్రాముల ఓజీ గంజాయి, 15 గ్రాముల సాధారణ గంజాయి, ఎల్ఎస్‌డీ స్టాంపులు, స్మోకింగ్ బాంగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా తొమ్మిది మొబైల్ ఫోన్లు, ఒక కారును సైతం సీజ్ చేశారు.

# కార్పొరేట్ రంగంలో నిశ్శబ్ద విపత్తు

### విరామం లేని పని గంటలు...
### ఒత్తిడి, అలసటతో ఉద్యోగులు సతమతం.......
### మాదక ద్రవ్యాలకు బానిసలవుతున్న వైనం.....






అమృత్ తెలంగాణ తెలుగు దినపత్రిక ఎడిటర్ ఎస్ అమృత్

అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి భారత కార్పొరేట్ రంగం ఇప్పుడు ఓ నిశ్శబ్ద విపత్తును ఎదుర్కొంటోంది. విపరీతమైన ఒత్తిడి, ఎంత చేసినా తరగని పని కారణంగా ఉద్యోగులు శారీరకంగా, మానసికంగా అలసటకు గురవుతున్నారు. ఇదో వృత్తిపరమైన సింద్రోమ్ అని సాక్షాత్తూ ప్రపంచ ఆరోగ్య సంస్థే చెబుతోంది. ఉద్యోగులకు విధి నిర్వహణ వ్యసనంగా మారిపోతోంది. వారు అందులోనే కూరుకుపోయి బయటికి రాలేకపోతున్నారు. పని ప్రదేశంలో తక్షణమే వ్యవస్థాగతమైన సంస్కరణలు చేపట్టని పక్షంలో పరిస్థితి దారుణంగా తయారవుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరించారు.

రెడ్ జోన్‌లో ఉద్యోగులు

ఆవిష్కరణలకు, ఆర్థిక వృద్ధికి ఎంతగానో దోహదపడుతున్న మన కార్పొరేట్ రంగంలో ఇప్పుడు అలసట, ఆందోళన, ఉత్ప్రేరకాలపై మౌనంగా ఆధారపడడం కన్పిస్తున్నా యి. కార్పొరేట్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల పరిస్థితి ఆందోళనకర స్థాయిలో ఉన్నదని నిపుణులు చెబుతున్నారు. ఉద్యోగుల మానసిక ఆరోగ్యం దెబ్బతింటోందని, వారు మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారుతున్నారని ముంబయిలోని సమర్పణ్ మెంటల్ హెల్త్ సంస్థకు చెందిన కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ భక్తి జోషి ఆందోళన వ్యక్తం చేశారు. విరామం లేకుండా పని చేయడం, వృత్తిపరమైన పోటీ కారణంగా ఉద్యోగులు 'రెడ్ జోన్'లోకి వెళ్లిపోతున్నారని ఆమె తెలిపారు.

మాదక ద్రవ్యాలకు బానిసలై...

మన దేశంలో పనిచేసే వయసున్న వారిలో సుమారు 60 శాతం మంది దీర్ఘకాలిక అలసట, అధిక పనిగంటలు, ఉద్యోగ అభద్రత వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. విరామం అనేదే లేకుండా నిరంతరం పనిచేస్తుంటే తమలో వృత్తిపరమైన నైపుణ్యం తగ్గుతోందేమోనన్న అభిప్రాయం కూడా వారిలో కలుగుతోంది. ఐటీ, ఫైనాన్స్, కన్సల్టింగ్, మార్కెటింగ్ వంటి రంగాలలో ఉన్న వారు రోజుకు 14 గంటల వరకూ పని చేస్తుంటారు. ఆ ఒత్తిడిని తట్టుకోవడానికి వారు ఆల్కహాల్, నికోటిన్, నిద్ర మాత్రలకు అలవాటు పడుతున్నారు.

ఎగ్జిక్యూటివ్‌లు గతంలో అప్పుడప్పుడూ మాదక ద్రవ్యాలు తీసుకునే వారు. కానీ ఇప్పుడది సర్వసాధారణమై పోయింది. ఒత్తిడి, ఆందోళన, నిద్రలేమి నుంచి దూరం కావడానికి మద్యం, సిగరెట్లు, ఉత్ప్రేరకాలు...చివరికి ఓవర్-ది-కౌంటర్ మందులు కూడా తీసుకుంటున్నారు. సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ 2019లో ఇచ్చిన ఓ నివేదిక ప్రకారం దేశంలోని పురుషుల్లో మద్యపానం 27.3 శాతం ఉండగా మహిళల్లో 1.6 శాతంగా ఉంది. అయితే ఇది పెరుగుతోంది. ముఖ్యంగా పట్టణాల్లో పని చేస్తున్న వృత్తి నిపుణుల్లో మరింత ఎక్కువవుతోంది.

భావోద్వేగ ఒత్తిడి

కార్పొరేట్ రంగంలో సమావేశాలు జరిగేటప్పుడు మద్యం సేవించడం షరా మామూలుగా మారింది. ఉద్యోగులు, అధికారుల మధ్య జరిగే చర్చల సందర్భంగా భావోద్వేగాలకు సంబంధించిన వ్యక్తిగత అంశాల ప్రస్తావనే ఉండదు. ఎన్ఐఎంహెచ్ఏఎన్ఎస్ నివేదిక ప్రకారం దేశంలోని పెద్దల్లో సుమారు 10.6 శాతం మంది మానసిక రుగ్మతలతో బాధపడుతున్నారు. వీరిలో 70 నుంచి 92 శాతం మందికి తగిన చికిత్స అందడం లేదు. కోవిడ్-19 తర్వాత నిశ్శబ్ద సంక్షోభం మరింత తీవ్రమైంది. ఇంటి నుంచే పని చేసే అవకాశం దక్కిన ఉద్యోగుల పరిస్థితి దారుణంగా తయారైంది. కార్యాలయ, వ్యక్తిగత స్పేస్ మధ్య సరిహద్దులు చెరిగిపోయాయి. ఫలితంగా పనిగంటలు బాగా పెరిగాయి. దానితో పాటే భావోద్వేగ ఒత్తిడి కూడా పెరిగింది. మహిళా ఉద్యోగుల పరిస్థితి మరింత దయనీయంగా తయారైంది.

# ప్రజలు కెసిఆర్ ని కోరుకుంటున్నారు

## 41,31 వార్డులలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్
## మత్స్యకారులను ఆదుకున్నది కేసీఆర్ ని మర్చిపోవద్దు
## మైనార్టీలకు అండగా నిలిచింది కేసీఆర్
## కరెంట్ లేని తెలంగాణలో వెలుగులు నింపింది కేసీఆర్





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ నిర్మల్ పట్టణంలోని 41 మరియు 31 వార్డులలో ఈరోజు సాయంత్రం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు చేరుకొని కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఓటు అభ్యర్తించారు. అన్ని వర్గాలను కడుపులో పెట్టుకుని చూసుకున్న కేసీఆర్ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి రాంకిషన్ రెడ్డి, బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, రాథోడ్ సురేందర్ తదితరులు ఉన్నారు

# బైంసా పట్టణంలోని 25వ వార్డులో డీసీసీ అధ్యక్షుడి ముమ్మర ప్రచారం



బైంసా మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వేదుమా భోజ్జుపటేల్,

నిర్మల్ జిల్లా బైంసా ఫిబ్రవరి 8 అమృత్ తెలంగాణ బైంసా పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అంటేనే అన్ని కులాలకు మతాలకు అన్ని వర్గాలకు సంబంధించిన పార్టీ అని సెక్యూలర్ పార్టీ అని వర్గాలు అభివృద్ధి చెందితేనే భారతదేశం అభివృద్ధి చెందుతుంది అని నమ్మే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బైంసా పట్టణ కేంద్రంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇద్దామంటే కోర్టులో కేసు వేసి హైకోర్టు నుండి స్టే తీసుక వచ్చి బైంసా పట్టణ కేంద్రానికి ఒక్క ఇల్లు కూడా రానివ్వకుండా చేసిన పార్టీ ఎంఐఎం పార్టీ అని అన్నారు. ఇక్కడ పేద ప్రజల గురించి వాళ్లకు అవసరం లేదని వాళ్ళ సొంత రాజకీయ లాభం కోసం మాత్రమే రాజకీయం చేస్తారని అన్నారు. బైంసా పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి బైంసా పట్టణంని ఇంకా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు మీరు ఇక్కడ మున్సిపల్ చైర్మన్ ను గెలిపిస్తే మన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని తీసుకువచ్చి ఇక్కడ ఎన్ని నిధులు అవసరమైతే అన్ని నిధులు ఇచ్చి దేశంలోనే రోల్ మోడల్ మున్సిపాలిటీగా బైంసా పట్టణం యొక్క మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తానని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడే ఏకైక పార్టీ ఏదైనా ఉంది అని అంటే అది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.

ఎలక్షన్ అయిన తర్వాత బైంసా మున్సిపాలిటీకి పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేపించి బైంసా మున్సిపాలిటీ దేశానికి ఆదర్శంగా రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతానని అన్నారు.

# పట్టణంలో భారీ ఫ్లాగ్ మార్చ్


## ఎన్నికల నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి
## ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణే లక్ష్యం
## నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి
## నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణ జరుగుతుంది
## ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దు
## మద్యం, డబ్బు, బహుమతులపై
## సమాచారం ఉంటే డయల్ 100కు తెలియజేయండి
## సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయవద్దు
## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆదిలాబాద్ పట్టణంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో సాయుధ పోలీసు సిబ్బందితో కలిసి భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పట్టణంలోని రణ దివ్యా నగర్, గాంధీనగర్, కుర్షిద్ నగర్, తాటిగూడ ప్రాంతాల మీదుగా ఈ ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, ఎన్నికల నియమ నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికలు పూర్తిగా నిష్పక్షపాతంగా నిర్వహించబడతాయని తెలిపారు. మద్యం, డబ్బు, బహుమతులు వంటి ప్రలోభాలకు ఎవరూ గురికావద్దని, అలాంటి సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు, అసత్య ప్రచారాలు చేయకుండా శాంతి భద్రతలకు సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం పోలీసు శాఖ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి సిఐలు కె ఫణిదర్,కే నాగరాజు, బి సునీల్ కుమార్, రూరల్ ఎస్ ఐ వి విష్ణువర్ధన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్.

## నిర్మల్ పట్టణ 36వ వార్డు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు బీజేపీలో చేరిక.





బిజెపిలో కాంగ్రెస్ నాయకుల చేరికలు

నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 8 అమృత్ తెలంగాణ నిర్మల్ పట్టణం బుధవార్ పేట్ 36వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మౌర్య ప్రవీణ్, పడిగేల మురళి, పడిగేల ముకేష్, దర్శనం పరమేశ్, తో పాటు పలువురు యువకులు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారి సమక్షంలో భారతీయ జనతా పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి గారు

వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెడిసెమ్మ రాజు, చరణ్ మౌర్య, రవి,కత్తి సుధాకర్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ విస్తృత ఎన్నికల ప్రచారం



విద్యానగర్ లో ప్రచారం చేస్తున్న శాసనసభ్యులు పాయల్ శంకర్ బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి హనుమన్లు యాదవ్



ప్రజలకు ఓటు వేయాలని తెలియజేస్తున్న శాసనసభులు పాయల్ శంకర్ పక్కన బిజెపి అభ్యర్థి హనుమాన్లు యాదవ్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ ఎమ్మెల్యే శ్రీ పాయల్ శంకర్ గారు ఈరోజు పట్టణంలోని వార్డు నంబర్లు 12, 14, 41, 42, 43, న్యూ హౌసింగ్ బోర్డు, టీచర్ కాలనీ, సంజయ్ నగర్ ప్రాంతాలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆదిలాబాద్ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లో రూ. 200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేసి విద్యా రంగాన్ని బలోపేతం చేశామని తెలిపారు.

అదేవిధంగా, రిమ్స్ ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ యూనిట్ ఏర్పాటు చేసి, కొత్త డాక్టర్ల నియామకాలు పూర్తి చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు.

వార్డు నంబర్ 12లోని ఎన్‌హెచ్‌బీ ప్రాంతం మరియు 170 కాలనీల్లో రూ. 2 కోట్లతో బీటీ రోడ్లు నిర్మించామని, ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సదుపాయాలు కల్పించామని చెప్పారు.

వార్డు నంబర్ 14లోని పోచమ్మ ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం ద్వారా ఆధ్యాత్మిక వాతావరణాన్ని మెరుగుపరిచామని తెలిపారు. అలాగే, ఆదిలాబాద్ జిల్లాకు మంజూరైన విమానాశ్రయం (ఎయిర్‌పోర్ట్) వల్ల భవిష్యత్తులో ఈ ప్రాంతానికి మెరుగైన రవాణా సౌకర్యాలు మరియు ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతాయని అన్నారు.

అర్హులైన పేదలందరికీ ఇళ్ల పథకాలు, మెరుగైన మౌలిక వసతులు, తాగునీరు, రోడ్లు, విద్యా, వైద్య సదుపాయాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు. బీజేపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆదిలాబాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజల సహకారం అవసరమని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో పార్టీ అభ్యర్థులకు మద్దతుగా తెలంగాణ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్ల హుస్సేని గారితో కలిసి కంది శ్రీనివాస రెడ్డి ప్రచారం.



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్ల హుస్సేని గారు,డీడీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరుపున ప్రచారం నిర్వహించారు. ఆదివారం కంది శ్రీనివాస రెడ్డి , డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్, కలిసి మున్సిపల్ పరిధిలోని 28, 29 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు మొమ్మద్ సోయబ్, పర్వీన్ బాను ఎ/శీ జహీర్ రంజాని తరుపున పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం చేపట్టారు. వార్డులలో అన్ని మౌలిక సదుపాయాలు కావాలన్నా, పట్టణం అభివృద్ధి చెందాలన్నా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేసారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# రేపటి నుంచి అందుబాటులో ఫర్టిలైజర్ బుకింగ్ యాప్: ఏఓ రచన..



ముధోల్ :అమృత్ తెలంగాణ: రేపు టీ నుండి పర్టీలైజర్ బుకింగ్ యాప్ ద్వారా ఎరువులను పంపిణీ చేయనున్నట్లు ముధోల్ మండల వ్యవసాయ శాఖ అధికారిణి దాసరి రచన ఒక ప్రకటన లోతెలిపారు. ఈ యాప్ ద్వారా పంపిణీలో పారదర్శకత పెరుగుతుందన్నారు. డీలర్, షాప్‌ల వద్ద గందరగోళం, క్యూ లైన్లు తగ్గుతాయన్నారు. పంట, భూమి విస్తీర్ణం ఆధారంగా న్యాయమైన కేటాయింపు జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా కౌలు రైతులకు కూడా యూరియా అందుబాటులోకి వస్తుందన్నారు. మండలం అందుబాటులో ఉన్న యూరియాను రైతులు వేసిన పంటను బట్టి వారికున్న విస్తీర్ణాన్ని బట్టి ఏ డీలర్ దగ్గర, ఏ సొసైటీలో అయినా అందుబాటులో ఉన్న యూరియాను నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ యాప్ ద్వారా రైతులకు పూర్తిస్థాయిలో ఎరువులు అందుబాటులోకి వస్తాయన్నారు. ఒకసారి నమోదు చేసుకున్న తర్వాత 24 గంటల లోపు ఆ రైతు నమోదు చేసుకున్న డీలర్ దగ్గరికి వెళ్లి కొనుగోలు చేసుకోవచ్చునన్నారు. ఏదైనా పరిస్థితులలో 24 గంటల లోపు యూరియాను తీసుకోనట్లయితే ఆ యొక్క బుకింగ్ రద్దు అవుతుందని తెలిపారు. మళ్లీ రైతులు బుక్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇందులో పట్టాదారులు, పట్టా పుస్తకాలు లేని రైతులు, కౌలు రైతులు యూరియాను బుక్ చేసుకునే వెసులుబాటు ఉందని తెలిపారు. రైతు వేదికల వద్ద ఏఈవోలు యాప్ గురించి రైతులకు ప్రత్యేక అవగాహన కూడా కల్పించడానికి అందుబాటులో ఉంటారన్నారు. ఈ అవకాశంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# 96 మద్యం బాటిల్ల స్వాధీనం.

## ఎన్నికలలో ప్రభావితం చేసేందుకు మద్యం తరలిస్తున్న ఇద్దరిపై కేసు, వాహనం స్వాధీనం.
## టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీల సందర్భంగా మద్యం అక్రమంగా తరలిస్తున్న ఇద్దరిని పోలీసులు పట్టుకున్నట్లు టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె. నాగరాజు తెలిపారు. రణ దివ్య నగర్‌కు చెందిన చందాల రవి, అజయ్ అనే వ్యక్తులు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తూ ఓటర్లను ప్రభావితం చేసే ఉద్దేశంతో మద్యం తరలిస్తుండగా పోలీసులు గుర్తించారు. వారి వద్ద నుండి 96 క్వార్టర్ మద్యం బాటిల్స్ (17.280 లీటర్లు) స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మద్యం విలువ సుమారు రూ. 13,440/- గా ఉందని తెలిపారు. అదేవిధంగా మద్యం తరలించడానికి ఉపయోగించిన ఒక బైక్‌ను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి విచారణ కొనసాగుతున్నట్లు టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె. నాగరాజు తెలిపారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓటెయ్యండి.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించండి ఆదిలాబాద్ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం : బోరంచు శ్రీకాంత్ రెడ్డి


మున్సిపల్ ఎన్నికల ప్రచారం చేస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి


ప్రజలకు నమస్కారం తెలియజేస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ నేడు మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 9,12,40,41 కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్ధతుగా గడప గడప కు కాంగ్రెస్ పార్టీ ప్రచారం లో పాల్గొని చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఓటర్లను అభ్యర్తించడం జరిగింది. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రతి కుటుంబానికి ఏదో ఒక సంక్షేమ పథకాన్ని అందించడం జరిగిందన్నారు. పదేళ్లు అధికారం లో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డును అందించ లేదని దుయ్యబట్టారు. కాంగ్రె స్ పార్టీ అధికారంలోకి రాగానే సిఎం రేవంత్ రెడ్డి గారు పేదలకు సన్న బియ్యం అందించాలన్న ఉద్దేశంతో రేషన్ కార్డులను అందజేశారని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో దాదాపు 50వేల పైగానే ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిం చదని, త్వరలోనే నిరుద్యోగు లకు ప్రభుత్వ ఉద్యోగ నోటి ఫికేషన్ జారీ చేస్తుందన్నారు.

## కాగజ్‌నగర్ మున్సిపాలిటీ 12వ వార్డులో జరిగిన సమావేశంలో ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్ గారితో కలిసి పాల్గొన్న మున్సిపాలిటీ ఎన్నికల కోఆర్డినేటర్ ఆడే గజేందర్




సమావేశంలో మాట్లాడుతున్న ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ కొమురం భీం ఆసిఫాబాద్ న్యూస్ : ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వార్డుల సమస్యల పరిష్కారం కావాలంటే అధికార పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను విజయం సాధింపజేయాలని పిలుపునిచ్చారు గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి చేయని పార్టీ ప్రతిపక్షంలో ఉండి ప్రజల కోసం ఏమి చేస్తుందని ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు

# ఓటు హక్కు వజ్రాయుధం: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షిషా



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైనదని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఆదివారం (రాంఎజుజూ) ఓటరు చైతన్య కార్యక్రమంలో భాగంగా స్థానిక కే.ఆర్.కె కాలనీలో భారీ ఓటరు అవగాహన ర్యాలీని నిర్వహించారు. అంతకుముందు కాలనీలో నిర్వహించిన అవగాహన ర్యాలీనీ ఆర్డీఓ స్రవంతి జెండా ఊపి ప్రారంభించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైనదని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటును వినియోగించుకోవాలని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచడమే లక్ష్యంగా ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కాలనీవాసులందరితో ఓటు హక్కు వినియోగంపై కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ స్రవంతి, డివైఎస్ఓ శ్రీనివాస్, డీపీఆర్ఓ విష్ణువర్ధన్, మెప్మా పిడి రాజు పాల్గొన్నారు. అలాగే తహసిల్దార్లు శ్రీనివాస్, గోవింద్, వేణుగోపాల్‌తో పాటు ఇతర జిల్లా అధికారులు, యువత, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధికి పట్టం కట్టండి...దోపిడీకి కాదు పబ్బు రాజు

చౌటుప్పల్ :అమృత్ తెలంగాణ: చౌటుప్పల్ మున్సిపాలిటీ 12వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా ఆదివారం కొనసాగించారు. ఈ ప్రచార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జ్ పబ్బు రాజు గౌడ్ హాజరై రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వార్డు ప్రజలకు వివరించారు. 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాక చిరంజీవి ప్రచార ర్యాలీ వార్డు అధ్యక్షులు చెరుకు లింగస్వామి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పబ్బు రాజు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పాలనలో రోడ్లు,రేషన్ కార్డులు,ఉచిత బస్సు ప్రయాణం,రైతు రుణమాఫీ,గృహ జ్యోతి, సీఎం రిలీఫ్ ఫండ్,ఎల్ఓసి చెక్కులు వంటి పథకాలు రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్నాయని తెలిపారు. అలాగే, స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే నాయకుడని పేర్కొన్నారు. 12 వార్డు అభివృద్ధి కోసం నిస్వార్థంగా కృషి చేసే అభ్యర్థి పాక చిరంజీవిని గెలిపించాలని, అభివృద్ధికి పట్టం కట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బొంగు జంగయ్య గౌడ్, కంచరకుంట్ల వెంకట్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ బుంగపట్ల భారతమ్మ, మాజీ కౌన్సిలర్ సుల్తాన్ రాజు, వార్డ్ ఇన్చార్జిలు



మాధగోని శేఖర్ గౌడ్, బక్క శ్రీనాథ్, తీగుళ్ల బాలరాజు, పార్టీ సీనియర్ నాయకులు తమ్మకొండ రాజు, మాస సుధాకర్, మానుపాటి వెంకటేశ్వర్, బొమ్మకంట శివ, సుల్తాన్ శేఖర్, జాజుల శివ, అల్లి కృష్ణ, సాయి, కంచరకుంట్ల శశిధర్ రెడ్డి, తేలుకుంట్ల నవీన్, మహిళా నాయకురాలు మాజీ ఉప సర్పంచ్ పాక పద్మ, బొబ్బిల సంధ్య, రెడ్డి లక్ష్మి, చిందం జ్యోతి, జిట్టం, కవిత, కౌసల్య, బుడ్డా దివ్య తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలో పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా








అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ కొనసాగుతున్న పోలింగ్ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది, ఇతర శాఖల ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్న తీరును పర్యవేక్షించారు. అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనల ప్రకారం సాగాలని ఆదేశించారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చే సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. బ్యాలెట్ పేపర్ల భద్రత విషయంలో అత్యంత జాగ్రత్తలు పాటించాలని, ఓటింగ్ పూర్తైన తర్వాత వాటిని నిబంధనల మేరకు భద్రపరచాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, ఎన్నికల నోడల్ అధికారి ఫణీందర్, మున్సిపల్ ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో దంత వైద్య సేవలను మరింత చేరువ చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఆదివారం స్థానిక మంగళ మూర్తి కన్వెన్షన్ హాల్ లో ఇండియన్ డెంటల్ అసోసియేషన్ (IDA) – 2026 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో దంత వైద్య సేవలను మరింత చేరువ చేయాలని, గత కార్యవర్గం సాధించిన విజయాలను అభినందిస్తూ, నూతన కార్యవర్గం కూడా అదే ఉత్సాహంతో ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో పొగాకు వినియోగం అధికంగా ఉండటం వల్ల వస్తున్న నోటి క్యాన్సర్ వంటి వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. "ఆరోగ్య పాఠశాల" కార్యక్రమం ద్వారా పాఠశాల విద్యార్థుల్లో పొగాకు, మద్యం, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తున్నామని, దీనికి ఐడీఏ (IDA), ఐఎంఏ (IMA) వైద్యులు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఆశ్రమ పాఠశాలల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో మాతృ మరణాలను తగ్గించడంలో పురోగతి సాధించామని వెల్లడించారు. కార్డియో–రెస్పిరేటరీ కేసుల వల్ల తలెత్తుతున్న సమస్యలను పరిష్కరించేందుకు ఐసీయూ (ICU), ఎంఐసీయూ (MICU)లను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులకు మెమోంటో, శాలువాలతో కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో డా.డి.ఎన్.స్వామి, డి. చలపతి రావు, నూతన అధ్యక్షులు డా. ఆర్. ఆనంద్, కార్యదర్శి డా. చిన్మయ్ వాజే, వైద్యులు వెంకట్ రెడ్డి, సాయిరాం, రవీందర్, అమూల్య, ఇతర వైద్య ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెతికి తీయడం కోసమే టాలెంట్ టెస్ట్



చౌటుప్పల్ :అమృత్ తెలంగాణ: మానసిక ఒత్తిడి లేకుండా పదవ తరగతి విద్యార్థులు పరీక్షలను రాయాలని విద్యార్థులు దాగి ఉన్న సృజనాత్మకమైన తెలివితేటలను వెలికి తీయడం కోసం ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్ తిగుళ్ల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం అరవిందో జూనియర్ కళాశాల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రం అరవింద జూనియర్ కళాశాల చైర్మన్ బత్తుల శంకర్ గౌడ్ ఆవిష్కరించి మాట్లాడుతూ స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలలో ఏర్పడిన ఎస్ఎఫ్ఐ విద్యార్థులతో సమస్యలే కాకుండా విద్యార్థులు దాగి ఉన్న సృజనాత్మక తీయడం కోసం నిరంతరం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, త్వరలో రాబోయే పదవ తరగతి పరీక్షలను ఎలాంటి మానసిక ఒత్తిడి లేకుండా ధైర్యంగా రాసి ఫలితాలు సాధించాలని తల్లిదండ్రుల కళల్ని నిలబెట్టాలని అన్నారు. విద్యార్థులు ముందుగా భయాన్ని విడిచిపెట్టి కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు, విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ నిర్వహించడ జరుగుతుంది, చదివే అన్నింటికీ మూలమని ఉన్నతంగా చదివి జీవితంలో మంచి స్థానంలో ఉండాలని అన్నారు. ఉన్న తక్కువ సమయాన్ని ఎక్కువగా ఉపయోగించుకోవాలని సమయాన్ని వృధా చేసుకోవద్దని పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ చేసే కార్యక్రమాల్లో విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు, ఎస్ఎఫ్ఐ నిర్వహించిన మండల స్థాయి టాలెంట్ టెస్టులో 300 మంది పదవ తరగతి విద్యార్థులు పరీక్షకు హాజరై పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు SFI మండల సహాయ కార్యదర్శి సాతిరి మనోజ్ మండల ఉపాధ్యక్షులు దోనూరు శ్రావణ్, ఈరిగి వరుణ్,. నాయకులు మల్లేష్ నవదీప్ ,సృజన,చంద్రిక ప్రసన్న అనూష మనీషా శిరీష . కీర్తన అనూష ఝాన్సీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## హాలియా మున్సిపాలిటీ ఎన్నికలు చింతల చంద్రారెడ్డికి బ్రహ్మరథం



హాలియా : అమృత్ తెలంగాణ: హాలియా మున్సిపాలిటీ ఎన్నికల నగారా మోగడంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఈ నెల 11వ తేదీన జరగనున్న ఎన్నికల్లో భాగంగా, ఏడవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చింతల చంద్రారెడ్డి తన ప్రచారంలో దూసుకుపోతున్నారు. 'హస్తం' గుర్తుపై పోటీ చేస్తున్న ఆయన, వార్డులోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజల మద్దతు కోరుతున్నారు. ప్రజా క్షేత్రంలో అఖండ ఆదరణ లభిస్తుంది. గత కొన్ని రోజులుగా వార్డులో విస్తృతంగా పర్యటిస్తున్న చంద్రారెడ్డికి గడపగడపనా ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు. మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలుకుతుండగా, వృద్ధులు ఆయనకు ఆశీస్సులు అందజేస్తున్నారు. వార్డు అభివృద్ధి చింతల చంద్రారెడ్డితోనే సాధ్యమని స్థానికులు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.?యువత అండ.. గెలుపే లక్ష్యం గ ఈ ఎన్నికల్లో చంద్రారెడ్డి గెలుపు కోసం వార్డులోని యువత స్వచ్ఛందంగా ముందుకు రావడం విశేషం.

# స్వార్థపరులతో సమాజం బాగుపడుతుందా....

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి అమృత్ తెలంగాణ ఫిబ్రవరి 8 నేటి భారతీయ సమాజంలో SC (షెడ్యూల్డ్ కాస్ట్) మరియు ST (షెడ్యూల్డ్ ట్రైబ్) కమ్యూనిటీలకు చెందిన వ్యక్తులు ఉన్నత విద్య, ఉద్యోగాలు సాధించిన తర్వాత తమ కమ్యూనిటీలోని పేదలు, బాధలు అనుభవిస్తున్న వారిని పట్టించుకోకపోవడం ఒక సామాన్యమైన ఆరోపణ. ఇది కేవలం వ్యక్తిగత ఎంపిక కాదు, బదులుగా మానసిక, సామాజిక, ఆర్థిక మరియు వ్యవస్థాగత కారణాల సమ్మేళనం. ఈ విశ్లేషణలో వివరంగా చర్చిస్తాను. ఇది దళిత (SC) మరియు ఆదివాసీ (ST) కమ్యూనిటీలలో ఉన్నత స్థాయికి చేరిన వారి మానసిక పరిస్థితి, సమాజంలోని డైనమిక్స్ మరియు చారిత్రక సందర్భాలను పరిగణనలోకి తీసుకుంటుంది.

మానసిక కారణాలు:

ఉన్నత స్థాయికి చేరిన SC/ST వ్యక్తులు తమ కమ్యూనిటీని ఆదుకోకపోవడానికి మానసిక కారణాలు ప్రధానంగా ఉంటాయి. ఇవి చారిత్రకంగా ఏర్పడిన కుల వ్యవస్థ నుండి ఉద్భవిస్తాయి, ఇది దళితులు మరియు ఆదివాసీలను 'అంటరాని' వారిగా లేదా తక్కువ స్థాయి వారిగా చిత్రీకరిస్తుంది.

ఇంటర్నలైజ్డ్ అప్రెషన్: (Internalized Oppression): చాలా మంది దళితులు మరియు ఆదివాసీలు బాల్యం నుండి కుల ఆధారిత వివక్షతను అనుభవిస్తారు, ఇది వారిలో 'తక్కువతనం' భావనను పాతుకుపోయేలా చేస్తుంది. ఉన్నత స్థాయికి చేరిన తర్వాత, వారు తమ కమ్యూనిటీని 'పాత గతం'గా చూసి, దాని నుండి దూరం జరిగిపోవాలని కోరుకుంటారు. ఇది ఒక మానసిక రక్షణ వ్యూహం -- తమను తాము ఉన్నత కులాలతో అనుసంధానం చేసుకోవడం ద్వారా సమాజంలో ఆమోదం పొందాలనే ప్రయత్నం. ఇది 'సోషల్ డిఫీట్' (సామాజిక ఓటమి) అనే మానసిక స్థితికి దారితీస్తుంది, ఇక్కడ వ్యక్తి తన కమ్యూనిటీని సహాయపడటం కంటే, తన వ్యక్తిగత గుర్తింపును మార్చుకోవడానికి ప్రాధాన్యత ఇస్తాడు.

ఐడెంటిటీ క్రైసిస్ మరియు అసిమిలేషన్: ఉన్నత విద్యా సంస్థలు లేదా ఉద్యోగాలలో దళితులు తరచుగా వివక్షతకు గురవుతారు, ఇది వారిలో ఆందోళన, డిప్రెషన్ మరియు తక్కువ సెల్ఫ్-ఎస్టీమ్‌ను పెంచుతుంది. సాధించిన విజయాన్ని కుల రిజర్వేషన్‌కు ఆపాదించడం వల్ల వారు తమ కమ్యూనిటీని ప్రతినిధీకరించడం కంటే, ఉన్నత కులాల సమాజంలో 'అనుసరించడం' (assimilation)కు ప్రాధాన్యత ఇస్తారు. ఇది మానసికంగా వారిని తమ మూలాల నుండి వేరు చేస్తుంది.

సర్వైవర్ గిల్ట్ లేదా ఇండివిడ్యువలిజం: కొందరు వ్యక్తులు తమ విజయాన్ని వ్యక్తిగత కష్టపడి సాధించినదిగా చూస్తారు, కమ్యూనిటీ సహాయాన్ని మరచిపోతారు. ఇది వెస్టర్న్ ఇండివిడ్యువలిజం ప్రభావం కావచ్చు, ఇక్కడ వ్యక్తిగత ఉన్నతికి ప్రాధాన్యత ఇవ్వడం సామాన్యం. అయితే, ఇది మానసికంగా 'గిల్ట్'ను కలిగిస్తుంది, కానీ అది సహాయం చేయడానికి దారితీయకపోవచ్చు.

ఇతర కారణాలు (సామాజిక, ఆర్థిక, వ్యవస్థాగత)

మానసిక కారణాలతో పాటు, ఇతర కారణాలు కూడా ముఖ్యమైనవి:

క్రీమీ లేయర్ మోనోపలీ: రిజర్వేషన్ ప్రయోజనాలు చాలా మంది SC/STలలో ఆర్థికంగా బలమైన కొందరికే చేరుతాయి, మిగిలిన పేదలు అవకాశాలు కోల్పోతారు. ఉన్నత స్థాయి వారు తమ కమ్యూనిటీని సహాయపడకుండా, తమ కుటుంబాలకు మాత్రమే ప్రయోజనాలు అందిస్తారు, ఇది సామాజిక అసమానతను పెంచుతుంది.

సామాజిక భయం మరియు బ్యాక్‌లాష్: ఉన్నత స్థాయి SC/ST వ్యక్తులు తమ కమ్యూనిటీని సహాయపడితే, ఉన్నత కులాల నుండి వివక్షతకు గురికావచ్చు. ఇది వారిని 'కుల రాజకీయాలు' నుండి దూరం చేస్తుంది. అలాగే, ప్రైవేట్ సెక్టర్‌లో కుల గుర్తింపు దాచిపెట్టడం సామాన్యం, ఇది కమ్యూనిటీ సహాయాన్ని అడ్డుకుంటుంది.

ఆర్థిక మరియు విద్యా అసమానతలు: పేదరికం, విద్యా లోపం మరియు భూమి లేకపోవడం వల్ల దళితులు మరియు ఆదివాసీలు ఆరోగ్య, ఉపాధి అవకాశాలు కోల్పోతారు. ఉన్నత స్థాయికి చేరుకున్న వారు ఈ సమస్యలను పరిష్కరించడానికి ఆసక్తి చూపకపోవడం వల్ల అసమానతలు కొనసాగుతాయి.

ఒక ఉదాహరణ -- మనం మినిస్టర్ లేదా చీఫ్ మినిస్టర్‌తో షేక్ హ్యాండ్ ఇచ్చేటప్పుడు కెమెరా వైపు ప్రత్యేకంగా చూడటం -- ఇది 'పెర్ఫార్మేటివ్ నార్సిసిజం' (Performative Narcissism) లేదా 'స్టేటస్-సీకింగ్ బిహేవియర్'కు సంబంధించిన మానసిక అవలక్షణం. ఇది వ్యక్తి తన ఉన్నత స్థాయిని ప్రదర్శించడం ద్వారా సామాజిక ఆమోదం కోరుకోవడం, తన 'విజయం'ను పబ్లిక్‌గా ధృవీకరించు కోవడం. SC/ST నేపథ్యంలో, ఇది 'కాంపెన్సేటరీ బిహేవియర్' కావచ్చు -- గతంలో అనుభవించిన అవమానాలను మరచిపోయి, ఉన్నత సమాజంలో తన స్థానాన్ని బలపరచుకోవడం. ఇది మానసికంగా 'ఇంపోస్టర్ సిండ్రోమ్'కు వ్యతిరేకం -- తన విజయాన్ని అతిగా ప్రదర్శించడం ద్వారా ఆత్మవిశ్వాసం పెంచుకోవడం.

SC/STలలో ఎదిగిన వారి మానసిక పరిస్థితికి బలమైన సంబంధం ఉంది. SC/ST కమ్యూనిటీలలో ఎదిగిన వారు తరచుగా వివక్షత, అవమానం మరియు సామాజిక ఓటమిని అనుభవిస్తారు, ఇది వారి మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది (ఆందోళన, డిప్రెషన్, తక్కువ సెల్ఫ్-ఎస్టీమ్). ఉన్నత స్థాయికి చేరిన తర్వాత, ఈ గత అనుభవాలు వారిని కమ్యూనిటీ నుండి దూరం చేస్తాయి, ఎందుకంటే అది 'పాత బాధలు'ను గుర్తుచేస్తుంది. ఇది 'అప్‌వర్డ్ మొబిలిటీ'లో భాగం, కానీ ఇది కమ్యూనిటీ సాలిడారిటీని బలహీనపరుస్తుంది. అయితే, కొందరు దళిత నాయకులు (ఉదా., బీఆర్ అంబేద్కర్ ప్రేరణతో) కమ్యూనిటీని ఆదుకుంటారు, కానీ ఇది అరుదు.నా విశ్లేషణ పై బహుజనుల స్పందన,



డాక్టర్ కే ఎల్ రాములు అమృత్ తెలంగాణ తెలుగు దినపత్రిక నిర్మల్ నిజాంబాద్ బ్యూరో ఇంచార్జ్

# మున్సిపల్ ఎన్నికలకు పటిష్ట పోలీస్ బందోబస్తు

## ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించాలి
## ప్రచార గడువు ముగిసిన తర్వాత ప్రచారం నిషేధం
## సీసీ కెమెరాల నిఘాలో అన్ని పోలింగ్ కేంద్రాలు
## ప్రశాంత, నిష్పక్షపాత ఎన్నికలే జిల్లా పోలీసు శాఖ ప్రధాన లక్ష్యం
## జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి . ఈ నెల 11వ తేదీన నిర్మల్ జిల్లాలోని మూడు మున్సిపాలిటీలకు జరగనున్న ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసింది అని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు. ఎన్నికల సమయం మొదలు కొని ఫలితాలు వెల్లడించే వరకు ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జిల్లా అంతటా ముందస్తు చర్యలు చేపట్టామని, ఎన్నికల ప్రక్రియ మొత్తం కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్, ఎలక్షన్ సెల్ ద్వారా నిరంతరం పర్యవేక్షణలో ఉంటుందని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలు మరియు కీలక ప్రాంతాలు సీసీ కెమెరాల నిఘాలో ఉన్నాయని స్పష్టం చేశారు. ప్రచార సమయం రేపు అనగా 9వ తేదీ సోమవారం సాయంత్రం 5 గంటలకు ముగుస్తుందని తెలిపారు. ప్రచార సమయం ముగిశాక అభ్యర్థులు లేదా వారి మద్దతుదారులు ఎవరూ కూడా ప్రచారం నిర్వహించరాదని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించి ప్రచారం నిర్వహిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కేసులు నమోదైతే అభ్యర్థిత్వం కూడా కోల్పోయే అవకాశముందని హెచ్చరించారు. సోమవారం సాయంత్రం 5 గంటల నుంచి ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు సైలెన్స్ డేగా పరిగణించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమయంలో స్థానికేతరులు, ఓటర్లు కానివారు కాలనీలు, వార్డుల్లో సంచరించరాదని, అక్కడ ఉండకూడదని స్పష్టం చేశారు.ఓటర్లను డబ్బు, మద్యం, బహుమతులు వంటి వాటితో ప్రలోభాలకు గురిచేయవద్దని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఓటర్లు ఎలాంటి భయాలు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల కోరారు.



నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల

# తారక్ డయాగ్నోస్టిక్ సెంటర్ నందు ఉచిత వైద్య శిబిరం

భువనగిరి కలెక్టరేట్ / తుర్కపల్లి :అమృత్ తెలంగాణ: భువనగిరి జిల్లా కేంద్రంలోని శ్రీ ఆర్ కె హాస్పిటల్ ఆధ్వర్యంలో తుర్కపల్లి మండలం తుర్కపల్లి గ్రామంలో గల తారక్ డయాగ్నొస్టిక్ సెంటర్ నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. తారక్ డయాగ్నొస్టిక్ సెంటర్ మరియు చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరం నందు తుర్కపల్లి గ్రామ పరిసర ప్రాంత ప్రజలకు ఉచితంగా బిపి షుగర్ న్యూరోపతి పరీక్షలు నిర్వహించి, ప్రముఖ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రాజకుమార్ చే ఉచిత కన్సల్టేషన్ నిర్వహించారు.తదనంతరం డాక్టర్ సలహా మేరకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ ఉచిత వైద్య శిబిరం నందు 100 మంది వరకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తారక్ డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వాహకులు కొండల్ రెడ్డి, పడిగం భానుశంకర్ తెలియజేశారు. ఈ సందర్భంగా క్యాంప్ నిర్వాహకులు మాట్లాడుతూ తుర్కపల్లి గ్రామ, పరిసర ప్రాంతాల ప్రజలకు వారి ఆరోగ్యం పట్ల అవగాహనకల్పిస్తూ క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించుకోవడం వల్ల పెద్ద పెద్ద వ్యాధుల బారిన పడకుండా నివారించుకోవచ్చునని కృతజ్ఞతలు తెలియజేశారు.



# బాన్సువాడలో 48 గంటల్లోనే హత్య కేసును చేదించిన పోలీసులు

కామారెడ్డి :అమృత్ తెలంగాణ: బాన్సువాడ సబ్ డివిజన్ పరిధిలోని పిట్లం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసును పోలీసులు కేవలం 48 గంటల్లోనే చేదించి నిందితుడిన అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు బాన్సువాడ డి.ఎస్.పి విట్టల్ రెడ్డి తెలిపారు. సోమవారం బాన్సువాడ ల ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయినా మాట్లాడుతూ సీసీ కెమెరా ఫుటేజ్ సహా సాంకేతిక ఆధారాల ఆధారంగా నేరస్థుడిని గుర్తించినట్లు పేర్కొన్నారు. "చట్టం నుంచి ఎంతటి వారైనా తప్పించుకోలేరు" అని ఆయన స్పష్టం చేశారు. తేదీ 06-02-2026న పిట్లం గ్రామానికి చెందిన కోట సిద్ధులు తన నిర్మాణంలో ఉన్న ఇంటి వద్ద జాతీయ రహదారి – – 161 పక్కన రాజేష్ అనే వ్యక్తి మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు స్థానికులు సమాచారం ఇచ్చారు. వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# కెతికా అందం కెవ్వు కేక




కెతికా శర్మ.. పరిచయం అక్కర్లేని అందాల అపరంజి. ఎప్పుడూ మత్తెక్కించే ఫోటోలను సోషల్ మీడియా వేదికగా పంచుకునే ఈ కుర్రది ఎంతో మంది కుర్రాళ్లకు నిద్రలేని రాత్రులను మిగిలిస్తోంది. రొమాంటిక్ సినిమా ద్వారా ఇండస్ట్రీకి పరిచయం అయింది కెతికా శర్మ. ప్రముఖ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ తన కుమారుడు హీరోగా పెట్టి చేసిన ఆ సినిమా అట్టర్ ఫ్లాప్ అయింది. ఆ తర్వాత వైష్ణవ్ తేజ్ తో రంగరంగ వైభవంగా సినిమా చేసింది ఈ బ్యూటీ. ఆ సినిమా కూడా డిజాస్టర్ గా మిగిలిపోయింది. ఈ సినిమాలు ప్రేక్షకులను మెప్పించలేకపోయినా.. కెతికా శర్మ మాత్రం తన అందంతో కుర్రకారును మెప్పిస్తూనే ఉంది. మోడల్ గా ఉన్నప్పుడే ఒక రేంజ్ లో క్రేజ్ సంపాదించుకుంది కెతికా. సినిమాలతో ప్రేక్షకులకు పరిచయం కావడంతో తన అందాల ప్రదర్శన డోసును అమాంతం పెంచేసింది. సినిమాల గెలుపు ఓటములతో సంబంధం లేకుండా సోషల్ మీడియాలో ఈ బ్యూటీ తన అందచందాలను ఆరబోస్తూనే ఉంది. తాజాగా వెల్వెట్ టాప్ వేసుకున్న ఫోటోలను ఈ కుర్రది తన ఇన్ స్టాగ్రామ్ అకౌంట్ లో పోస్టు చేసింది. అందులో ఈ బ్యూటీ చాలా ఘాటుగా కనిపిస్తోంది. తన ఎద ఎత్తులను లోతులను కొలుచుకోండి అన్నట్లుగా ఫోజులు ఇచ్చింది. రెండు చేతులు పైకెత్తి ఎద సంపదను ఆసాంతం చూపిస్తోంది. రెండు చేతుల పక్క నుండి కైపుగా చూస్తూ కుర్రాళ్ల మతి పోగొడుతోంది. సినిమాలతో ఎలాగూ గుర్తింపు రాకపోవడంతో ఇక సోషల్ మీడియానే తన వేదికగా మార్చుకుంది ఈ రొమాంటిక్ బ్యూటీ. తాను ఎలాంటి సినిమాలకైనా రెడీ అన్నట్లుగా ఉంటున్నాయి తన పిక్స్. కేతిక శర్మ మొత్తానికి గ్లామర్ తో మాత్రం కేక పుట్టిస్తోంది. ప్రస్తుతం ఈ అమ్మడు అదీ ఇదీ అని కాకుండా అన్ని ఫిల్మ్ ఇండస్ట్రీలతోనూ టచ్ లో ఉన్నట్లు తెలుస్తోంది. తెలుగు సినిమాల్లో నటించేందుకు చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. అలాగే ఈ అమ్మడికి తమిళ ఇండస్ట్రీ నుండి కూడా కొన్ని ఆఫర్లు వస్తున్నట్లు తెలుస్తోంది. వీలైతే హిందీ సినిమాల్లోనూ నటించి అక్కడ కూడా జెండా పాతేందుకు సిద్ధంగా ఉంది కేతిక శర్మ.

# అతని ప్రవర్తనతో చాలా భయపడ్డా!

ప్రతీ ఇండస్ట్రీలో హీరోయిన్లకు కొన్ని నియమాలుంటాయని, అవి అన్ని చోట్లా ఒకేలా ఉండవని ప్రముఖ నటి మాళవికా మోహనన్ తెలిపింది. ప్రతీ ఇండస్ట్రీలో హీరోయిన్లకు కొన్ని నియమాలుంటాయని, అవి అన్ని చోట్లా ఒకేలా ఉండవని ప్రముఖ నటి మాళవికా మోహనన్ తెలిపింది. సౌత్ లో కనిపించాలంటే హీరోయిన్ మరీ సన్నగా ఉండకూడదని, అలా ఉంటే తప్పని శరీరాకృతి విషయంలో తాను ఎన్నో ఛాలెంజెస్ ఎదుర్కొన్నట్టు మాళవికా తెలిపింది. ఒకప్పుడు తనపై ఎన్నో విమర్శలు వచ్చాయని మాళవిక వెల్లడించింది. గతంలో తనపై వచ్చిన విమర్శలు తనను ఎంతగానో బాధించాయని చెప్తూ తనకు ఎదురైన ఓ చేదు అనుభవాన్ని మాళవిక బయటపెట్టింది. ఒకరోజు రాత్రి తాను ఫ్రెండ్స్ తో కలిసి ముంబైలోని లోకల్ ట్రైన్ లో జర్నీ చేశానని, ఆ జర్నీ టైమ్ లో తనని ఒకతని ప్రవర్తన చాలా భయపెట్టిందని మాళవికా మోహనన్ తెలిపింది. మరో సినిమాను ఓకే చేసిన ప్రభాస్ జర్నీ చేస్తున్న టైమ్ లో ఆ కంపార్ట్‌మెంట్‌లో తను, తన స్నేహితులు తప్ప ఎవరూ లేరని, ఆ టైమ్ లో ఒకతను తమ కంపార్ట్‌మెంట్ లోకి వచ్చేందుకు ట్రై చేశాడని, అక్కడున్న గ్లాస్ డోర్ నుంచి తొంగిచూస్తూ ముద్దిస్తావా అని సైగలు చేశాడని, అతని ప్రవర్తన తనను, తన ఫ్రెండ్స్ ను భయపడేలా చేసిందని, ఆ టైమ్ లో అసలేం చేయాలో అర్థం కాలేదని మాళవిక వెల్లడించింది. అలా భయపడుతూ ఉండగా ట్రైన్ మరో స్టేషన్ కు వచ్చిందని, అక్కడ తమ కంపార్ట్‌మెంట్ లోకి మరికొంత మంది వచ్చాక తమ భయం మొత్తం పోయిందని మాళవిక తెలిపింది. ఇక హీరోయిన్ లుక్స్ విషయంలో కూడా మాళవిక మాట్లాడింది. కొంచెం బరువు పెరిగి నార్త్ లో సినిమా చేయాలనుకుంటే అక్కడ ఛాన్సులు రావని, నార్త్ సినిమా కోసం కొంచెం సన్నబడి తిరిగి సౌత్ కు వస్తే ఇక్కడ బొద్దుగా ఉంటేనే బావుంటావంటారని మాళవిక తనకు ఎదురైన అనుభవాలను చెప్పుకొచ్చింది. దీంతో ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తల్లో కన్ఫ్యూజ్ అయ్యానని, తర్వాత మెల్లిగా సిట్యుయేషన్స్ అర్థమయ్యాయని ఏదేమైనా ఫిట్‌గా, హెల్తీగా ఉండాలని డిసైడ్ అయినట్టు అమ్మడు తెలిపింది. తన కెరీర్ స్టార్టింగ్ లో సన్నగా ఉన్నానని ఎంతోమంది ట్రోల్ చేశారని, ఆ తర్వాత కొంచెం లావు అయ్యేసరిగా అప్పుడు కూడా తనను విమర్శించారని చెప్పిన మాళవిక దక్షిణాది హీరోయిన్లు ఎక్కువగా బొడ్డు మీదనే ఫోకస్ చేస్తారని, సోషల్ మీడియాలో కూడా బొడ్డు కనిపించేలా దిగిన ఫోటోలనే షేర్ చేస్తారని సంచలన వ్యాఖ్యలు చేసింది మాళవిక.



# హైబ్రిడ్ పిల్లతో అందుకే అందరికీ ఇబ్బంది!

సాయి పల్లవిని సినిమాకు ఒప్పించాలంటే ఎంత కష్టమవుతుంది? అన్నది ఓ సందర్భంలో చందు మొండేటి ఎంతో ఓపెన్ గా చెప్పిన సంగతి తెలిసిందే. సాయి పల్లవిని సినిమాకు ఒప్పించాలంటే ఎంత కష్టమవుతుంది? అన్నది ఓ సందర్భంలో చందు మొండేటి ఎంతో ఓపెన్ గా చెప్పిన సంగతి తెలిసిందే. ఆమెతో కలిగిన అనుభవాన్ని చందు రివీల్ చేసాడు. ఆ సమయంలో కథ, పాత్రల విషయంలో సాయిపల్లవి రెయిజ్ చేసే డౌట్లు మామూలుగా ఉండవు..ఆమెతో ఎవరు సినిమా తీయాలన్నా? ఒప్పించాలన్నా వాళ్లకు చుక్కలు కనిపిస్తాయన్నారు. సాయి పల్లవిని ఒప్పించడం అంటే? ఏ డైరెక్టర్కి అయినా ఓ సవాల్ గానే ఉంటుందని తన అనుభవాన్ని చెప్పే ప్రయత్నం చేసారు. తాజాగా సాయి పల్లవి కథలను ఎలా ఎంచుకుంటుందో రివీల్ చేసింది ఎలాటి పాత్రలోనైనా దాని లోతెంత అని చూస్తా. ఆ పాత్రలో బరువైన భావోద్వేగం ఉందా? లేదా? అన్నది ఎక్కువగా చూస్తా. దాని మీద నాలో నేనే విశ్లేషణ చేసుకుంటా. నటిస్తే ఎలా ఉంటుంది అన్నది మాత్రం సీరియస్ గా ఆలోచన చేస్తా. అన్నది తర్వాత సంగతి ఆ పాత్ర ద్వారా ప్రేక్షకుల్లో ఎంత వరకూ గుర్తింపు వస్తుందన్నది చూసుకుంటా. ఎందుకంటే ప్రేక్షకులకు నిజాయితీగల కథలు మాత్రమే చెప్పాలి. ఏ పాత్ర పోషించినా అందులో భావోద్వేగానికి ప్రేకేక్షకులు కనెక్ట్ అవ్వాలి. అలా కనెక్ట్ కాలేనప్పుడు ఎంత గొప్ప పాత్ర పోషించినా అది వృద్ధా ప్రయత్నమే అవుతుంది. అవార్డుల కన్నా ప్రేక్షకుల ప్రేమను గెలుచు కోవడం అన్నది గొప్ప విషయం. కానీ.. అవార్డుల గురించి ఎప్పుడు ఆలోచించను. ప్రేక్షకుల మెప్పు తర్వాత అవార్డులు వస్తే దాన్ని బోనస్ గా మాత్రమే భావిస్తాను. అలా అవార్డులకు రెండో ప్రాధాన్యత ఇస్తానని తెలిపింది. సాయిపల్లవి అందుకే తక్కువ సినిమాలు చేయగల్గింది. నటిగా తనకంటూ కొన్ని పరిమితులు విధించుకుని కొనసాగుతుంది. ప్రకటనల్లో కనిపించదు...గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటుంది. కోట్లు ఇస్తామన్నా నో ఛాన్స్ అంటూ రిజెక్ట్ చేస్తుంది





ఈశాన్యామహేశ్వరి హాట్ ఇన్ బ్లూ

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com